భారత్ సమాచార్.నెట్
BHARATH SAMACHAR DIGITAL

4, ఏప్రిల్ 2026, శనివారం

భారత్ సమాచార్

# మెండోరాలో ఐస్ క్రీమ్ లను అమ్మనివ్వకండి: మహిళలు




భారత్ సమాచార్,నిజామాబాద్ జిల్లా: కల్తీ ఆహారం ఆరోగ్యానికి హానికరం స్వచ్ఛమైన ఆహారమే జీవన దారం అంటున్న మెండోరా మండల కేంద్రానికి చెందిన మహిళలు.. కల్తీ, పూర్తి కెమికల్స్ తో తయారయ్యే ఐస్ క్రీమ్ లను అమ్మే వాహనాలను చుట్టు ప్రక్కన గల చాలా గ్రామాల్లో గ్రామల్లోకి రానివ్వద్దని ఓ మంచి ఆలోచనతో గ్రామ పంచాయితీ గ్రామ అభివృద్ధి కమిటీ కలిసి నిర్ణయించి తీర్మానం చేసుకున్నారు. మెండోరా గ్రామంలో మాత్రం విచ్చలవిడిగా ఐస్ క్రీమ్ అమ్మే వాహనాలు తిరుగుతున్నాయని పిల్లల ఆరోగ్య భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఐస్ క్రీమ్ లను అమ్మటానికి వచ్చే వాహనాలను మెండోరాకు కూడ రాకుండా స్థానిక గ్రామ పంచాయతీ కార్యవర్గం, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని గ్రామానికి చెందిన మహిళలు కోరుతున్నారు.

© 2026 Bharath Samachar